Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : Flat No. 208,Ramya Residency,
Ambedkar Nagar, Arilova,
Visakhapatnam - 530 040, Andhra Pradesh.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 15 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 మార్చి 16-31 | పేజీలు : 8 | ₹ : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(గతసంచిక తరువాయి...)

సమాజంలో భక్తులలో అధిక శాతం వారు తమ పాపాలకు ప్రాయశ్చిత్తంగా బలులు అర్పిస్తూ పాపాలకు రక్షణ పొందినట్లు భావిస్తూ ఉపశమనం పొందుతారు. మనకైతే తండ్రియైన దేవుడే తన ప్రియ కుమారున్ని ఈ లోకానికి పంపి శిలువపై బలి అర్పించి సర్వలోకులను పాపాలనుండి రక్షించినట్లు తెలుసు. ఈ రక్షణకు అంతం లేదు. శాశ్వత రక్షణ. ఈ యుగం నిలుచునంతవరకూ అనగా ప్రభువు రాకడ వరకూ కాపాడే నిత్యరక్షణ. ఇది మనలను నిత్యము రక్షించేదని గ్రహించి భయభక్తులు కలిగి వుండాలి.

అంతగొప్ప రక్షణను పొందిన మనలో అనేకులు రక్షణ విషయంలోను, దేవుని పనుల యందును ఎంతో నిర్లక్ష్యతను అగుపర్చుట చూస్తుంటాం, వింటుంటాం. వారలా భావించుటకు కారణం వారికి దేవునిగూర్చి బోధించే బోధలో పసలేదని సులువుగా గ్రహించవచ్చును. అందువలన వారు దేవుని పనులయందు ఆసక్తి కనబర్చక రేపు చూడొచ్చు, చెయ్యొచ్చు అని వాయిదాలు వేస్తారు. అలా అనుకునేవారెవరైనా రేపటికి ఈ లోకంలో ఉండగలరని చెప్పలేనివారే లేఖనాలప్రకారం అని గుర్తెరగాలి. మనందరి రక్షణకు ప్రణాళిక దేవునిదైతే దిగ్విజయంగా అమలుపర్చిన వారు మన ప్రభువైన యేసుక్రీస్తు. మనకోసమే కాదుగాని సర్వలోకుల పాపాలకోసం ఆయన శిలువపై బలియై తన పరిశుద్ధ రక్తం చిందించినట్లు లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. మనకోసం దేవుని చిత్తం సంపూర్ణంగా నెరవేర్చుటకు భూమిపైకి నేటికి సుమారు 2000 సంవత్సరాలకు పూర్వవే శరీరధారిగా వచ్చిన దేవుని కుమారుడాయనని తెలియని క్రైస్తవులెవ్వరు? తెలుసుకున్న వారందరూ ఆయన చేసిన రక్షణ కార్యం ఎంత గొప్పదో తమ బ్రతుకు కాలంలో ఒకసారైన సంపూర్ణంగా ఆలోచించాలి. లేనియెడల అటువంటివారు క్రైస్తవులా? ఆలోచించాలి.

**దేవుని ఎరుగుదుమని వారు చెప్పుకొందురు గానీ అసహ్యులును, అవిధేయులును, ప్రతి సత్కార్యము విషయమై భ్రష్టులునైయుండి. తమ క్రియలవలన ఆయనను ఎరుగనున్నట్టున్నారు.**

క్రీస్తునంగీకరించిన వారెవరైనా 2లో..

లోకంపోకడ.! 2లో

ఆనందం (ఎడిటోరియల్) 3లో

దేవుడొక్కడే మనుష్యులంతా ఒక్కటే.!


ఇతర గ్రంథాల్లో క్రీస్తా?! క్రీస్తును బోధిస్తుంటే ఆపేదెవరు! 4లో

క్రైస్తవనాడు పాఠకులకో విన్నపం! 5లో

మందిరం 7 లో

తెలుసుకుందాం!

North East West South




## ప్రమాణాలు మెరుగుపరచుకోండి!

### భద్రతా సంస్థలకు ప్రధాని పిలుపు

ప్రమాణాలను పెంపొందించుకోవాలని భద్రతా సంస్థలకు ప్రధాని మన్మోహన్ సింగ్ పిలుపునిచ్చారు. మెరుగైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కొత్త తరం ఉగ్రవాదులు పోరాట వ్యూహాల్లో సైన్యం తరహా సామార్థ్యాలను సంతరించుకొన్నారని, వారిని ఎదుర్కొనేందుకు ఈ చర్యలు అవసరమని తెలిపారు. ఉగ్రవాదులు ముప్పు ఉన్న ప్రముఖుల సంఖ్య పెరుగుతుందని, ఇది ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రభుత్వాలకు ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి : చంద్రబాబు



గిరిజన ఆశ్రమ పాఠశాలల ఒప్పంద ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని తెదేపా అధినేత చంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరాపార్కు వద్ద దీక్షలు చేస్తున్న ఉద్యోగుల శిబిరానికి వచ్చిన బాబు.. వారికి మద్దతు తెలిపారు. గతంలో ఇచ్చిన జీవోను అమలు చేయలేదన్నారు. వారికి వెంటనే న్యాయం చేయాలని కోరారు.

## మహిళల కృషికి గుర్తింపేదీ?


### కామన్వెల్త్ ఉపన్యాసంలో సోనియా



వర్యావరణం.. వాతావరం.. విషయంలో మహిళలు చేసిన కృషి, రగిలించిన చైతన్యం... సాధించిన ఫలితాలు ప్రపంచ దృష్టికి రాకుండానే మింగిలిపోతున్నాయని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ధరిత్రి... వాతావరణంపై ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న చర్చల్లో మహిళల గళం వినపడాల్సిన తక్షణావసరం ఉందన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ విషయంలో లింగవివక్ష సుస్పష్టంగా గోచరిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు. వాతావరణం విషయానికి వచ్చేసరికి దేశాలమధ్య మాత్రమే కాదు... స్త్రీ, పురుషుల విషయంలో కూడా సమన్యాయం తప్పనిసరి' ని సోనియా నొక్కి చెప్పారు.

లోకోక్తి : మనిషి తనను తాను తెలుసుకుంటే భగవంతుడ్ని తెలుసుకున్నట్లే - రామకృష్ణ పరమహంస

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

(మొదటి పేజీ తరువాయి...)

ఆయనను మరియెక్కువగా తెలుసుకొనుటకు ఇష్టపడాలి. అందుకు వారు బైబిలును క్షుణ్ణంగా ధ్యానించాలి. తెలియనివి సంఘకాపరులను పెద్దలను, విజ్ఞులను అడిగి తెలుసుకోవాలి.

ఇందుకు భిన్నంగా తమ బాగోగులను గూర్చియే చర్చిలకు వస్తూ ఎల్లప్పుడు తమ కొరకు మాత్రమే ప్రార్థనలు చేసన్తూ జీవితం ముగించుకున్న వారు క్రీస్తుకు చేసిన మేలేమిటి? వారిని వారే పరీక్షించుకోవాలి. ఆశీర్వాదానికి నోచుకోవాలి.

**అందరును తమ స్వకార్యములనే చూచుకొనుచున్నారు గాని యేసుక్రీస్తు కార్యములను చూడరు.**

పై దేవుని వాక్యం మనలో అనేకులకు ఎంతో హెచ్చరికగా ఉంది. అందువలన యేసు క్రీస్తును గూర్చి చేయవలసిన కార్యాలున్నాయని గుర్తెరగాలి. అవి తెలుసుకుంటూ చేస్తూ మన బ్రతుకు కాలం ముగించుకోవాలి.

అట్లు చేయక బ్రతుకుకాలం ముగించుకుంటే వారు క్రీస్తుకార్యాలను ఏమాత్రం ఆలోచించనివారేనని గ్రహించుకుందాం. బైబిలునందు దేవుడు ఒక క్రమం ఏర్పరచారు. క్రమం ఎరిగి మన జీవితాలను ధన్యతను పొందువిధంగా మలచుకుందాము. ఆ క్రమాన్ని ఇహమందు పాటించని వారిని ప్రభువేమంటున్నారో చూడండి.

**అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను. అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును.**

ఇకపైనైనా బ్రతుకుకాలంలో సర్వలోకం కోసం తన ప్రాణాన్ని పెట్టిన మన ప్రభువైన యేసు క్రీస్తును రక్షణకర్తగా గుర్తుంచుకుంటూ అనుక్షణం నిరీక్షణతో, భయభక్తులతో గడపాలని గ్రహించుకుందాం. ఆలాగు జీవించువారికి ఆయన కృప తోడుగా ఉంటుందనేది లేఖన సాక్ష్యం. సమయముండగానే ప్రభువు కార్యాలను తెలుసుకుంటూ, నిర్వర్తిస్తూ బ్రతుకును క్రీస్తునందు పండించుకుందాము. రక్షణకర్తయైన దేవుడు సదాకాలం మనకును, ప్రభువు కార్యాసక్తి కలవారికిని తోడై యుండును గాక! ఆమెన్ (అట్లవును గాక) **(గమనిక: గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి).**

**చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి!!!**

## 'యేసుక్రీస్తు ఫోటో' ఉండొచ్చా? ఉండకూడదా?

**వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో!**

- సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?
- వాయిద్యాలు వాయించరాదా?
- క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?
- పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?
- లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?
- తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..

**జవాబులు మే నెల నుంచి..**

**మీ చందాలను చెల్లించండి. చందాదారులకు మాత్రమే క్రైస్తవనాడు పేపరు పంపబడుతుందని గమనించండి!**

జీవితం నూతనపరచే
క్రీస్తు దీవెన పండుగలు
DON'T MISS IT!
అందరూ.. ఆహ్వానితులే
సుబ్బలక్ష్మి కళ్యాణమండపము
పాస్ పోర్ట్ ఆఫీస్, శ్రీ కన్య థియేటర్ ఎదురుగా
రైల్వే న్యూకోలనీ బస్ స్టాప్, వైజాగ్ - 16
రివైవల్ సెంటర్
ఆదివారం ఆరాధనలు
ఉ॥6:00గం॥లకు
ఉ॥8:00గం॥లకు
ఉ॥10:00గం॥లకు
ENGLISH WORSHIP
సా॥5:00 గం॥లకు



Dr. P.J. Stephen Paul
వివరములకు: 9393117979

మనిషి జీవించునప్పుడొకలా! మరణించిన తర్వాతిలా!! ఇదేం చోద్యం!!!

# లోకంపోకడ.!

❒ బ్రతికున్నంతకాలం ఎవరైనా చేసిన కార్యాలు ప్రచురించినా లేక ప్రకటించినా తెగ పొగడుతున్నాడని అంటారు. అదే ఆ వ్యక్తి చనిపోయిన తర్వాత ఆ వ్యక్తి చేయని కార్యాలు చేసినట్లు ప్రచురించినా లేక పొగడినా ఎవ్వరేం అనరు!

❒ బ్రతికున్నంతకాలం ఆయా వ్యక్తులు ఏం చేసినా ఏదో లోపం చూపెడుతుంటారు. వీలున్నంతమట్టుకు విమర్శిస్తుంటారు. అదే ఆయా వ్యక్తులు చనిపోయిన తర్వాత విమర్శించిన వాళ్లే ఉన్నవీ, లేనివి కల్పించి పొగడుతుంటారు.

❒ ఎవరిగురించైనా వారు బ్రతికున్నప్పుడే వారు చేసిన మంచికార్యాలను బట్టి వారిని అభినందించాలి. అప్పుడు వారు మరెక్కువ మంచి కార్యాలు చేయుటకు ప్రయత్నిస్తూ చేస్తూనే ఉంటారు. అదే వారు చనిపోయిన తర్వాత వారి పార్థివ శరీరం వద్ద ఎవరెన్ని పలుకులు పలికినా వారు వినలేరు. దాని వల్ల వారికే ఆనందము ఉండదు.

❒ బతికున్నప్పుడే ఎవరి గురించైనా వారి వారి క్రియల్నిబట్టి అభినందించటమో లేక ప్రేమతో కూడిన సద్విమర్శలతో సరిచేయటమో చేయుటమేలు.

-వై.కనకరాజు

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
SAHITHI CERAMICS
ALL WALL & FLOOR TILES



SANITARY WARE
#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్
Sahithi Jewellers
BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి: 5 సంచిక: 15 16-31 మార్చి, 2011

★ ★ ★

# ఆనందం

మనిషికి ఆనందం ఎన్నో విధాల లభిస్తుందనుకుంటుంటారు. అది వారి వారి ఆలోచనా విధానాల్ని బట్టి, అప్పటి పరిసర ప్రభావాల్ని బట్టి అలా వారికి అన్పించవచ్చు. కానీ ఆనందమన్నది మనిషికి కేవలం 'దేవునిలో', 'దేవునితో' మాత్రమే ఉంటుందన్నది నిజం.అదికూడా దేవుడెవరు అని ఎరిగినవారికి మాత్రమే అట్టి ఆనందం లభించగలదు. దేవున్నెరిగిన వారు తమ బ్రతుకుల్లో ఏమున్నా, లేకున్నా ఆనందించగలరు. ఆలాగే తమ జీవితాల్లోకి కొత్తగా ఏమొచ్చినా, ఏమిపోయినా కూడా ఆనందించగలరు. ఎందుకంటే వారు దేవున్నెరిగినవారు. దేవునిలో ఉంటూ దేవునితో జీవిస్తున్న వారు. కాబట్టే వారికా ఆనందం. అందుకు నిదర్శనంగా బైబిల్లో అనేక మంది జీవితాలు మనకు కన్పడతాయి. ఇంతకూ దేవుడెవరు అన్నది చెప్పనేలేదు కదూ! ఇంకెవరు ' వాక్యమే' దేవుడెవరోనన్నది బైబిలు స్పష్టంగా బయల్పరచింది. 'వాక్యము' 'దేవుడైయుండెను' అన్నది స్పష్టంగా లేఖనాల్లో చూడగలం. ఆ వాక్యమే 'కృపా' 'సత్య' 'సంపూర్ణుడు'గా 'మనమధ్య' 'నివశించెను'. అన్న జడ్జిమెంట్ లేఖనాన్ని కూడా చదువగలం. ఇక దానిపై ఆర్గ్యుమెంటేల! కాబట్టి వాక్యాన్ని అనగా మన ప్రభువైన యేసుక్రీస్తుని నిత్యం ఎరుగుతూ తామెరిగింది అవి తెలియని అనేకులకు తెలియజెప్పు వారే నిత్యం దేవునిలో, దేవునితో ఆనందింపగలరు. అట్టివారికి 'ఇహలోక' అత్యాశలుండవు. వారికున్నదల్లా ఇలలో ప్రభువుని ప్రకటించుట. అట్టి వారు తమ బ్రతుకు యాత్రానంతరం పరలోకంలో ప్రవేశించుట ఖాయం. ఇది లేఖన సత్యం. అందరూ 'ఎరిగి' అనుసరించుట, ఆచరణలో ఇతరులకు కన్పరుచుట మరి ముఖ్యం. కన్నులారా మనందర్ని చూచే దేవుడున్నాడని ఎల్లప్పుడు గుర్తుంచుకొని ఆ దేవుని సంకల్పాన్ని తెలియని వారికి తెలుపుటే క్రైస్తవుల కర్తవ్యం. అపుడే నిజమైన 'ఆనందం' అంటే ఎటో అనుభవంలోకి వస్తుందని నేనంటాను...! మీరేమంటారు?

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్ధించుడి"

# దేవుడొక్కడే మనుష్యులంతా ఒక్కటే.!

★ **యావద్భూమిమీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి...**



- వై.ఎల్. రవిరాజు

యావత్ ప్రపంచంలో మనుష్యులు నిర్ణయించిన ఎన్నో జాతులు, కులాలు, మతాలు ఉన్నప్పటికి మనుష్యులంతా ఒక్కటేనని చెప్పుట మనం లోకంలో వింటున్న విషయమే. అలా చెప్తున్నా దేనికి ఇవ్వాల్సిన ప్రాధాన్యత దానికి ఇస్తూనే ఉన్నారు. వాటికోసం ఎంతకైనా తెగించేవారూ లేకపోలేదు! అటువంటి వారు ఉంటారనే దేవుడు శాస్త్రవేత్తల ద్వారా అనేక పరిశోధనలు చేయించి వాటి విశ్లేషణలను మనుష్యులమధ్యకు తీసు కెళ్తున్నారు. అటువంటి విశ్లేషణను ఈమధ్యే శాస్త్రవేత్తలు బయలుపర్చారు. ఆ వివరాల్లోకెళ్తే......

దేశంలోని 13 రాష్ట్రాలకు చెందిన, ఆరు భాషలు మాట్లాడే, 25 విభిన్న కుల వర్గాలకు చెందిన, 132 మంది వ్యక్తులను, 5 లక్షల జన్యువులను వీరు విశ్లేషించారట. దీనిలో - భిన్నమైన భారతీయ జాతులు, వర్గాలకు వారి వారి వంశపారంపర్య లక్షణాలు 40 నుండి 80 శాతం వరకూ రెండే మూల జాతుల నుంచి సంక్రమించాయని వెల్లడైంది. దీంతో భారతదేశంలో ప్రధానంగా ఉత్తర భారతీయ వంశజులు (యాన్‌సిస్ట్రల్ నార్త్ ఇండియన్ - ఎఎన్‌ఐ), దక్షిణ భారత వంశజులు (యాన్‌సిస్ట్రల్ సౌత్ ఇండియన్ -ఎఎస్‌ఐ)... జన్యుపరంగా కేవలం ఈ రెండు జాతుల జన్యుఛాయలే కనబడుతున్నాయని పరి శోధకుల్లో ఒకరైన శాస్త్రవేత్త కుమారస్వామి తంగరాజ్ (సీసీఎంబీ) వెల్లడించారు. సాధారణంగా ఉత్తర భారతీయులంతా ఆర్య సంతతి, దక్షిణాది అంతా ద్రవిడ సంతతివారనే మనలో అనేకులు ఇప్పటివరకూ నమ్ముతూ వచ్చారు. ఆ నమ్మకాన్ని ఈ పరిశోధన విభేధించుట ఆలోచించదగిన అంశంగా కన్పడుతుంది. జన్యుపరంగా చూస్తే - ఉత్తర భారత వంశజులంతా ప్రస్తుత ఐరోపా జాతులకు దగ్గరగానూ, దక్షిణ భారత వంశజులు మాత్రం ప్రస్తుత అండమాన్ దీవుల్లో అంతరించిపోతున్న ఓంగె గిరిజన తెగకు దగ్గరగా ఉందని వీరు వీరు తమ అభిప్రాయాన్ని వక్తీకరించారు. ఈ ఓంగె తెగ 65000 సంవత్సరాల క్రితం ఆఫ్రికా నుంచి వలస వచ్చిన ఆదిమ జాతికి బాగా దగ్గరగా ఉందని చెప్తున్నారు. ఆ విషయం గతంలో సిసిఎంబీ నిర్వహించిన అధ్యయనాల్లోనే వెల్లడైంది. మొత్తమ్మీద ఈ పరిశోధన ఆధారంగా చూస్తే- భారతదేశంలోని చాలా ఆధునికి జాతులు.. కులాలు, వర్గాలన్నింటిలోనూ కూడా ఈ ఎఎన్‌ఐ, ఎఎస్‌ఐ జాతులకు చెందిన జన్యులక్షణాలే కనబడుతున్నాయి. కాబట్టి ఈ కులాలన్నీ కూడా కొద్దిమంది మూలవంశీయుల నుంచే పుట్టుకొచ్చి ఉంటాయని అర్థమవుతోంది.

ఈ పరిశోధనావిష్కరణను బట్టి ఆలోచిస్తే ఆ రెండు జాతులు కూడా ఆదిమ జాతులనుండే వచ్చినవని నమ్మటకు ఆస్కారమేర్పడు తుంది. మరి ఆ రెండు జాతులు ఎక్కడినుండి వచ్చుంటాయని మనమాలోచిస్తే..... వారు మొదటి మానవులైన ఆదాము, హవ్వల నుండేనని బైబిలు సాక్ష్యమిస్తుంది. అంటే మనుష్యులు పుట్టింది ఒకరి నుండేనని మనం దీనిని బట్టి గ్రహించగలం. ఈ ఇద్దర్ని పుట్టించింది ఎవరని మనం అదే బైబిల్లో చూస్తే సమస్త సృష్టిని కల్గించిన దేవాది దేవుడేనని గ్రహించగం. చూసారా దేవుడు నరులను ఒకే జాతిగా (మనుష్యజాతిగా) పుట్టిస్తే వాటికి అనేక కులాలని, మతాలని మనుష్యుల్లోనే వేరు వేరుగా బ్రతుకుతున్నారు. క్రైస్తవుల్లోనే చాలా మంది తమ పెద్దల పారంపర్యాచారాలను పాటించుట చూస్తుంటే ఒకింత బాధా కరమే. ఎందుకంటే దేవుడు ఒక గ్రహాన్ని మన శరీరానికి సరిపోయే విధంగా మలచి అందులో అన్ని సమకూర్చి ఎక్కడపెట్టారో తెలుసా? మన పాదాల క్రింద ఉంచారు. అనేక రకాల ఖనిజ సంపదల ను మన పాదాల క్రింద పెట్టారంటే ఆయన మనిషికి ఇచ్చిన అధిక్యత ఎంటో అర్థంచేసుకోకపోతే అది మన వెర్రితనమే అవుతుంది! మనపై అంతగా ప్రేమను చూపిన దేవున్ని మనలో అనేకులు ఎక్కడపెట్టి పూజిస్తున్నారు? గుడుల్లోనా? గుండెల్లోనా? ఒక సారి ఆలోచించండి. మనం దేవున్ని హృదయమనే గుడిలో పెట్టుకోవాలే గాని మన చేతులతో నిర్మించబడిన దేవాలయాల్లో కాదన్న బైబిలు మాటను గ్రహించుట అతి ప్రాముఖ్యం. అందుకు నిదర్శనంగా బైబిల్లో వ్రాయబడిన ఈ వాక్యం చదవండి...

★ **జగత్తును అందులోని సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైయున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపబడు.**

మరి ఆయన నివాసస్థలమేది? అది మనదేహమే.ఇది బైబిలు జవాబు. మన దేహాన్ని ఆయన ఆలయమన్నారే గాని మనం లక్షల రూపాయలతో నిర్మించిన వాటిని అనలేదు. కాబట్టి దేవునికి మన హృదయాల్లో స్థానమిస్తే ఆయన మన జీవితాన్ని ఉన్నతంగా మలుస్తారు. దేవుడు మన హృదయాల్లో ఉంటే మారణకాండలు, అన్యాయాలు, మోసాలు, మనుష్యుల మధ్య వ్యత్యాసాలు ఉంటాయా? ఉండనే ఉండవు. అలానే కులాలు, జాతులు,మతాలు మొదలగు మనుష్యులను వేరుపర్చేవి మచ్చుకైనా కనపడవని నాకన్పిస్తుంది. మరి మీ జవాబు....?

***లోకోక్తి*:** మంచివారు పువ్వులమీదవాలి తేనెని గ్రోలే తెనెటీగల్లాంటివారు. ఇతరులనుంచి మంచినే గ్రహిస్తారు. దాన్ని ఇతరులకు చేరవేస్తారు. చెడ్డవారు పేడమీద పురుగులని భుజించు కాకుల్లాంటివారు. ఇతరులలోని చెడునే గ్రహించి అనేకులకు చాటుతారు.

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU** ON LINE A/C
Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

# చాకిరేవు

-ఎడిటర్

## ఇతర గ్రంథాల్లో క్రీస్తా?!

## క్రీస్తును బోధిస్తుంటే ఆపేదెవరు!

*ప్రభువునందు ప్రియులకు!*

ఈ మధ్యకాలంలో క్రైస్తవులపై దాడులు, బోధలు అడ్డగింపబడుట వింటున్నాం, కొన్ని చూస్తున్నాం. ఎందుకలా జరుగుతోందని గమనిస్తుంటే కారణం... అవగాహన లేని కొందరు సేవకులు, బోధకులన్పించుకొంటున్న వారేనని గ్రహించగలం. వీరికి బైబిల్లో పట్టుండదు. లేఖనాల్లో దేవుడు ఏమి వ్రాయించారో వీరికి అవసరం లేదు. అందువల్ల లేఖనాల్లో గల దేవుని మనస్సు వీరికి అర్ధంగాదు. కాబట్టి వీరికున్న అధిక తెలివితేటలతో ఇతర గ్రంథాల్లో వ్రాయబడిన వాటిని కొంత చదువుతూ వాటిని విమర్శిస్తుంటారు. వాటికి సంబంధించిన వారందరి మనస్సులను గాయపరుస్తారు. వారితో పండితులెదురై అనర్గళంగా కొన్ని శ్లోకాలు చదివి అర్థం చెప్పరా బిడ్డా? అని ప్రశ్నిస్తే మాత్రం నోరెళ్ల బెట్టుట మినహా ఏం చేయలేరు. ఆ శ్లోకాలు సంస్కృత భాషలో ఉంటాయి మరి! క్రైస్తవులన్న పేరున కొందరేమో.... మేము అనేక గ్రంథాలు చదివాం. వాటిలో మాకు దేవుడు కన్పడలేదు. ఆయా దేవుళ్లు చెడ్డవారు. అందుకే మేము క్రీస్తును నమ్మాం అని చెబుతుంటారు. ఇట్టి అజ్ఞానుల వల్లే మత సామరస్యం గల మన దేశంలో గొడవలొస్తున్నాయని బైబిలు పండితులు స్పష్టీకరిస్తున్నారు. వీరికి ఆయా గ్రంథాల్లో తమకు అనుకూలంగానున్నవి... అనగా వీరిలాంటి ఇంకో అజ్ఞాని వీరికి తెలిపినవే పట్టుకొని వ్రేళాడుతుంటారు. ఇలాంటి వారివల్లే వివాదాలు పుడుతున్నాయి. ఆర్ఎస్ఎస్, బిజెపి వారు వీరికి అప్పుడప్పుడు చితకబాదినా వీరికి బుద్ధిరావట్లేదట! పై పెచ్చు సువార్త మేం చెబుతుంటే తట్టుకోలేక మాపై తిరగబడ్డారు బ్రదర్ అంటారు. ప్రభువుకోసం ఎన్ని తన్నులైనా తింటాం బ్రదర్ అని గొప్పలు పోతుంటారు. అసలు వీరికి సువార్తంటే ఏంటో కూడా తెలియదు. ఒకవేళ ఎవరైనా తెలిపినా తెల్సుకొనే మనస్సే వీరికుండదు. దానిక్కారణం వీరికి జ్ఞానం లేకపోవుటే. బైబిలు అర్థం కావాలంటే హృదయశుద్ధి ఉండాలి. హృదయంలో ఏ మంచిపనికి చోటుండని వారికి దేవుడెలా అర్థమవుతాడు. తమ సొంత కష్టార్జితంతో ఎవరికీ ఏ సహాయం చేయరు. ఇట్టి వారూ క్రీస్తును బోధించేస్తుంటారు. బైబిలును విని గ్రహించే మంచి మనసులేకుండా ఉన్నవారు దేవునికోసం ఏ క్రియలు చేయగలరు? ఆలోచించాలి. హృదయం వాక్యాలతో నింపబడాలి. అవి మన నరనరాన జీర్ణించుకోవాలి. అప్పుడే ఆ వాక్యాలు మనలో ఫలిస్తాయి. అనేకులకు వెలుగుగా మనలోనుండే బయలువెళ్తాయి. అందుకు సహాయకుడు దేవుడే. దైవ సహాయంతో "సత్యమును" బట్టి వ్యాజ్యమాడితే మన ఎదురు నిలువగలిగే వారెవరు? ఆపగలిగే వారెవరు? ఆలోచించాలి. మనమెలా తన గురించి బయల్పరచాలో దేవుని మాటల్లోనే చూద్దాం.

**★ *మీ పెదవులు అబద్ధములాడుచున్నవి. మీ నాలుక కీడును బట్టి మాటలాడుచున్నది. నీతినిబట్టి యెవడును సాక్ష్యము పలుకడు. సత్యమును బట్టి వ్యాజ్యమాడడు. అందరు వ్యర్థమైన దాని నమ్ముకొని మోసపుమాటలు పలుకుదురు***

పై వాక్యాన్ని ఆసాంతం చదివారనే నమ్ముతున్నాను. పైన చెప్పుకున్న దుర్బోధకులు ఇతరుల గ్రంథాలు అబద్దాలన్నప్పుడు వాటిని బట్టి క్రీస్తును ఎలా బోధిస్తారు? ఆయా గ్రంథాల్లో క్రీస్తు కొరకు కొన్ని ఉన్నాయంటూ అవి నిజాలని మిగిలినదంతా అబద్దాలంటే బుద్ధి జ్ఞానం ఉన్న వారెవరైనా వీరినో వితండవాదిగా భావిస్తారు. మరి ముఖ్యంగా వీరి వాదం ఎంతో మూర్ఖత్వం అని వెల్లడిచేస్తారు. అలాంటి చోట్ల అల్లరే! అల్లరికి కర్త దేవుడు కాదని లేఖనం చెబుతుంది. కాబట్టి క్రైస్తవులు యేసు క్రీస్తును గూర్చి బోధించునపుడు వివేకులై బోధించాలి. బోధ విన్నవారిని ఆలోచింపజేయగలగాలి. తద్వారానే ఎవరైనా నూతనంగా యేసు మార్గంలోకి రాగలరు. అంతేగాని ఇతరుల గ్రంథాల్లో దేవుండ్లనబడినవారు చెడ్డోళ్లు, మా క్రీస్తే మంచోడు, దేవుడు అంటే వినే మనసు ఎవరికుంటుంది. అలా వారి దేవుళ్లు చెడ్డవారని ముందు తెల్సుకొని తర్వాత ఎవరు దేవుడని వెతికి, క్రీస్తు మంచివాడని, దేవుడని ఎరిగి నమ్మినవారు ఒకరూ ఉండరు. అలా ఉంటే లేఖనం తప్పయిపోతుంది. లేఖనం తప్పయితే మొత్తం బైబిలుపైనే అనుమానమొస్తుంది. "వినుటవలన విశ్వాసం కలుగును, వినుట క్రీస్తు గూర్చిన మాట" మాత్రమేనని బైబిలు లేఖనం. కాబట్టి క్రైస్తవులైనవారందరూ ఎవరికి వారే పరీక్షించుకొని చూసుకోండి. మీరెలా మారారో! మీరు మునుపు పూజించిన దేవుళ్లు తప్పని తెల్సుకొని మారారా? లేక మీకెవరైనా యేసుక్రీస్తును గూర్చియు, ఆయన లోకంలో చేసిన కార్యాలు వినుటవల్ల మారారా? ఆలోచించండి!బైబిల్లో దేవుడు అబద్దాలు వ్రాయించరు. క్రీస్తును గూర్చి విన్నవారు మాత్రమే మార్తారు. తామునమ్మిన దేవుళ్లు తప్పుడు వారని తెల్సుకొని మారరెవరూ. క్రీస్తు నొద్దకు ఎవరైనా రావాలంటే వారు తండ్రియైన దేవునిచే ఆకర్షించబడాలి అని యేసే సాక్ష్యమిచ్చారు.

ఇతరులకున్న గ్రంథాలు వ్యర్థమని బోధించు దుర్బోధకులు ఒకటి గమనించాలి. మీమాటల్లోనే వ్యర్థమన్న గ్రంథాల్లోనే ఏదో కొన్ని చోట్ల ఉన్న శ్లోకాలు వల్లెవేస్తూ వాటిల్లో క్రీస్తు ఉన్నారని బోధించుట అర్ధం లేనిది. మీ మాటలకు మీరే వ్యతిరేకులైతే ఎలా? ఇంత చెప్పినా మీరలానే భోధిస్తే మీకంటే దౌర్భాగ్యులింకెవరూ ఉండరన్నది అనేక బైబిలు పండితులమాట. వింటే మీ సేవాజీవితంలో శ్రేయస్కరం అనుభవిస్తారు. లేకుంటే మతకల్లోలాలకు కారకులై లోకంలో అందరిచే ద్వేషించబడతారన్నది నిజమంటున్న వాక్యప్రేమికులమాట నమ్మండి. అయినా మీరు మారకుంటే 'జైలుకూడు' ఖాయం అంటున్న రాజ్యాంగ నిపుణుల మాట నిజమైపోవచ్చు. అలా జైలుకెళ్తే క్రీస్తు కొరకేకదా బ్రదర్ అని సమర్థించుకొంటారేమో? క్రీస్తు అలా బోధించమన్లే. అలా మీరు ప్రభుత్వ శిక్షకు పాత్రులైతే అది మీ స్వయంకృతాపరాధమే సుమా! జరజాగ్రత్త.

# మార్చి ప్రాముఖ్యత.. నాడు!

➤ క్రీ.శ.1901లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రావతరణ కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు జననం. **మార్చి 16**

➤ క్రీ.శ.1955లో భారతీయ నాణ్యతా ప్రమాణాల విభాగం 'ఇండియన్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూట్ (ఐ.ఎస్.ఐ) కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. **మార్చి 17**

➤ క్రీ.శ.1919లో డిఫెన్స్ ఆఫ్ ఇండియా యాక్టుకు కొనసాగింపుగా బ్రిటిష్ సర్కారు రౌలట్ చట్టాన్ని ప్రవేశపెట్టింది. జాతీయోద్యమ నాయకులపై గురిపెడుతూ చేసిన ఈ చట్టాన్ని భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించారు. గాంధీజీ పిలుపునందుకుని దేశవ్యాప్తంగా ప్రజలంతా హర్తాళ్ నిర్వహించారు. చివరకు ఈ చట్టంపై నిరసన ఆ ఏడాది ఏప్రిల్‌లో జలియన్ వాలాబాగ్ దురంతానికి దారితీసింది. **మార్చి 18**

➤ క్రీ.శ.1279లో సాంగ్ సామ్రాజ్యం(చైనా) పై దాడి చేసిన మంగోలు చక్రవర్తి కుబ్లైఖాన్ ఆ యుద్ధంలో గెలిచి అక్కడ యువాన్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. **మార్చి 19**

➤ క్రీ.శ.1925లో వంగరాష్ట్రాన్ని రెండు ముక్కలుగా విభజించిన వైస్రాయ్ లార్డ్ కర్జన్ మరణం. **మార్చి 20**

➤ ఈ రోజున భూమిపై పగలు-రాత్రి సమయాలు సమానంగా ఉంటాయి. **మార్చి 21**

➤ క్రీ.శ.2000లో భారతదేశపు కమ్యూనికేషన్స్ ఉపగ్రహం ఇన్‌శాట్-3బిని విజయవంతంగాప్రయోగించారు. **మార్చి 22**

➤ క్రీ.శ.1974లో తాలూకా స్థాయిలో తెలుగును అధికార భాషగా ప్రకటిస్తూ మన రాష్ట్రప్రభుత్వం ఒక జీవో జారీ చేసింది. **మార్చి 23**

➤ క్రీ.శ.1930లో సౌరమండలంలోని తొమ్మిదో గ్రహానికి ప్లూటో అని పేరు పెట్టారు. **మార్చి 24**

➤ క్రీ.శ.1655లో శనిగ్రహపు అతిపెద్ద ఉపగ్రహం 'టైటాన్'ను డచ్ ఖగోళ శాస్త్రవేత్త క్రిస్టియన్ హ్యూజిన్స్ కనుగొన్నాడు. **మార్చి 25**

➤ క్రీ.శ.1934లో వాహనదారుల లైసెన్స్ కోసం నిర్వహించే డ్రైవింగ్‌టెస్ట్‌ను తొలిసారి బ్రిటన్‌లో నిర్వహించారు. **మార్చి 26**

## టిప్స్

✻ వండేముందు చెంచా నిమ్మరసం జోడిస్తే అన్నం తెల్లగా ఉంటుంది.

✻ ఫ్రిజ్‌లో పదార్థాల నుంచి వచ్చే ఘాటైన వాసనలు నియంత్రించాలంటే ఒక బ్రెడ్డు ముక్క పెట్టి చూడండి.

✻ వేయించేముందు నూనెకు చెంచా వెనిగర్ కలిపితే పదార్థాలు నూనె పీల్చకుండా ఉంటాయి.

✻ ఇంట్లో బొద్దింకలు బాధిస్తుంటే ఇలా చేయండి. అవి తిరిగే ప్రాంతంతో ముక్కలుగా కోసిన కలబందను ఉంచితే సరి.

✻ పుచ్చకాయను కోయడానికి ముందు బకెట్ నీళ్లలో వేసి గంటయ్యాక కోస్తే ముక్కలు చల్లగా ఉంటాయి.

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

ప్రధాన కార్యాలయము
క్రైస్తవనాడు పోస్ట్‌బాక్స్ నెం.- 2, విశాఖ - 40.



ఆరార్కే మూర్తి - చైర్మన్

**RRK'S SPIRITUAL AND CHARITABLE TRUST**

మీ ప్రయాసము ప్రభువునందు వ్యర్థము కాదని యెరిగి, స్థిరులును కదలనివారును,
ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి. 1 కొరింథి 15:58

**ప్రియమైన పాఠకులకు,**
యేసు నామమున శుభములు.

దేవుడు నాకిచ్చిన దర్శనమును బట్టి 2010 సంవత్సరం సెప్టెంబర్ 28 వ తేదీన **ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్** స్థాపించటం జరిగింది. ఈ సంస్థ ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని మా ఆశ. అంతే గాక సమాజానికి శ్రేయస్కరమైన దాన ధర్మ కార్యక్రమాలతో పేదపిల్లలకు, విధవరాండ్రకు, వృద్ధులకు సహాయపడాలని మా కోరిక. ఈ సంస్థకు మేనేజింగ్ ట్రస్టీగా నా కుమారుడు రాయసం పృధ్వీరాజ్ సేవచేస్తున్నాడు. ఇంకా కొందరు సభ్యులు ట్రస్టీలుగా పనిచేస్తున్నారు. గనుక ట్రస్ట్ చేపట్టే కార్యక్రమాల కోసం మీ అనుదిన ప్రార్ధనలలో జ్ఞాపకం చేసుకోవల్సిందిగా కోరుతున్నాను. ప్రేరేపించబడిన వారు మీ విరాళములను యం.ఓ. ద్వారా, చెక్‌లు ద్వారా, డిడి ద్వారా గానీ ఈ క్రింది చిరునామాకు మాత్రమే పంపించగలరు.

**దైవాశీస్సులు**
**క్రీస్తు నందు మీ - ఆరార్కే మూర్తి.**
email: acharyarrk@yahoo.com
website: www.acharyarrk.com

*<u>గమనిక</u>:*
ఆరార్కే గారి ట్రస్ట్‌కు, విజయవాడ నుండి ప్రచురింపబడుచున్న స్పందన ఆధ్యాత్మిక మాస పత్రికకు గానీ, సేవియర్స్ హార్ట్‌బీట్ మినిస్ట్రీస్‌కు గానీ ఎటువంటి సంబంధము లేదు.

**ఆరార్కేస్ స్పిరిట్యువల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్**

भारतीय स्टेट बैंक State Bank of India With you - all the way

రామంతా పూర్ బ్రాంచ్,
హైదరాబాద్ - 13 ట్రస్ట్ అకౌంట్.
**Trust A/C No. 314 813 56855**

చిరునామా : 210, ఫేస్ 2, రాధాదేవి అపార్ట్‌మెంట్స్ నెహ్రూ నగర్, రామంతాపూర్, హైదరాబాద్ - 13
ల్యాండ్ లైన్ : 040 - 27030205 సెల్ నెం : 98859 21360, 8121713172.

# క్రైస్తవనాడు పాఠకులకో విన్నపం!

'క్రైస్తవనాడు' పేపరు దేవుని దయ మనుష్యుల దయవల్ల రాష్ట్రాలు దాటింది. వెబ్‌సైట్ గల తొలి క్రైస్తవ పేపరుగా గుర్తింపు పొందింది. అత్యధిక విషయాల్లో క్రైస్తవనాడు 'తల'గానే ఉంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. కేవలం ఉనికి కోసం ఏదోనడుపుతున్నాము అన్న చందాన క్రైస్తవనాడు నడవట్లేదు. తొలి నుంచి ఎనిమిది పేజీలతో వెలువడుతుంది. నెలకు రెండుసార్లు విడుదలై ఇప్పటికే లక్షలాది పాఠకులకు పరిచయమైంది. సమయాభావం వల్ల ఒక్కోసారి నెలలో రెండు పేపర్లను కలిపి 16 పేజీలుగా ఇస్తున్నాం. పేజీల వారిగా పాఠకులకు ఎటువంటి కొదువాలేదు. అది కేవలం క్రైస్తవనాడుకే చెల్లిందన్న పాఠకుల అభిప్రాయాలే మాకు మరోబలం. కేలండర్లను గత ఏడాది ఈ యేడాది ఉచితంగా అందించింది క్రైస్తవనాడు. క్రైస్తవనాడు దేవుని జ్ఞానపు లోతులను గురించి ఆలవోకగా వివరిస్తుంది. అందుక్కారణం దేవుని సహవాసమే! కుటుంబం యావత్తూ లోకంలో కష్టపడుతూ దేవునిలో ఇష్టపడుతూ సేవ చేస్తుంటాం. వచ్చిందేదైనా క్రైస్తవనాడు పేపరుకు, దేవుని పరిచర్యల్లో గల అనేక వాటికి ఖర్చు పెడుతుంటాం. ఈ విషయంలో ఎవరైనా... ఎప్పుడైనా 'వచ్చి చూడుడి' అనగల సత్తా ఉన్న కుటుంబమే మాదని ఇప్పటికే ఎందరోనన్నెరిగిన వారు సాక్ష్యమిస్తుంటారు. కొన్ని మునుపటి క్రైస్తవనాడుల్లో ప్రచురించాం కూడా! కుటుంబ సాక్ష్యమంటే ఏంటో, అదెంత బలమో బాగుగా ఎరిగిన వారము. మమ్మల్ని మేము ప్రతిదినం దేవునిలో అనగా వాక్యములో దేవుని దయతో పెంపొరజేసుకుంటున్నాం. యేసు వద్ద అనుదినం నేర్చుకొంటున్నాం. మేము నేర్చుకొన్నదే క్రైస్తవనాడు ద్వారా మీ అందరికీ చేరవేస్తున్నాం. తద్వారా మీ అందరి దయ పొందగలుగుతున్నాం. మా కోరిక ఒకటే! అదేదనగా బ్రతికినంత కాలం క్రైస్తవనాడు ద్వారా మొదటి పేజీలో యేసుక్రీస్తుని వర్ణించుట, లోపలి పేజీల్లో సహోదరులకు దేవుని జ్ఞానాన్ని వివరించుట. వాటితోబాటు చదివేవారికి మేలుకలిగేట్లు...పురిగొల్పబడి ముందుకు సాగేట్లు... గద్దించబడి మార్పు చెందేట్లు చేయసామర్ధ్యం గల దేవుని చిత్తాన్ని బయల్పరచే రచనలుండేట్లు చూచుకొనుట. వాటిని మేము మరింత బలంగా దేవునికి మహిమగా చేసేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నా! క్రైస్తవనాడు పేపరు 'దేవునిసేవలో' మరింతగా మున్ముందుకెళ్లాలని యేసుక్రీస్తు నామములో దేవుని వేడుతున్నప్పుడల్లా సహకరిస్తున్న మీ అందరి గురించి కూడా మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకుంటున్నామని మీకు తెలియజేయుటకు సంతోషిస్తున్న....

*క్రీస్తునందు మీ సహోదరుడు.. వై. కనకరాజు*

**<u>లోకోక్తి</u> : నిత్యవిద్యార్థి అనుకుంటె నేర్చుకొనే తత్వం మిమ్మల్ని వెన్నంటే ఉంటుంది. అదే మీ ప్రగతికి తోడ్పడుతుంది. - అనామిక్**

## టిప్స్

* మిగిలిపోయిన బ్రెడ్‌ను కాసేపు ఓవెన్‌లో ఉంచి పొడిచేసి పులుసుల్లో వేసుకుంటే రుచిగా ఉంటుంది.
* టమాటా సాస్ మరింత మృదువుగా రావాలంటే అందులో కొద్దిగా పనీర్ కలిపి చూడండి.
* పచ్చళ్లు నిల్వకు ఆగాలంటే అందులో కొద్దిగా పసుపు కూడా వేస్తే సరి.
* పసుపు నిల్వ ఉంచిన డబ్బాలో నాలుగు ఎండు మిరపకాయలు వేస్తే పురుగు పట్టదు.
* మగ్గు నీళ్లలో చారెడు వంటసోడా వేసి దువ్వెనలను నానబెడితే వాటిలోని దుమ్ము పూర్తిగా పోయి శుభ్రపడతాయి.
* పిండి వంటలు చేసేటపుడు బాణలిలో నూనె పొంగకుండా ఉండాలంటే మరుగుతున్న నూనెలో తమలపాకు వేసి.. అది రంగు మారాక తీస్తే సమస్య ఉండదు.
* సగానికి కోసిన యాపిల్ ముక్కలు నల్లగా మారకుండా ఉండాలంటే తెల్లని భాగంలో ఉప్పు రాయాలి.
* పెరుగు పుల్లగా ఉంటే అందులో నాలుగు పచ్చి కొబ్బరి ముక్కలు వేస్తే పులుపు తగ్గుతుంది.
* ఇడ్లీలకి మినప్పప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.
* ఊరగాయలు బాగా ఊరాక గంటపాటు ఎండలో ఆరబెట్టి నిల్వచేస్తే ఎక్కువ కాలం ఉంటాయి.

చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి!!!

## 'యేసుక్రీస్తు ఫోటో' ఉండొచ్చా? ఉండకూడదా?

వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో!

- సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?
- వాయిద్యాలు వాయించరాదా?
- క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?
- పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?
- లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?
- తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..

మే నెల నుంచి..
మీ చందాలను చెల్లించండి.
చందాదారులకు మాత్రమే
క్రైస్తవనాడు పేపరు
పంపబడుతుందని
గమనించండి!

**మీ దగ్గర డబ్బుంది. సరే! మరి మీ కుటుంబమెలా ఉంది? మీ కుటుంబ సాక్ష్యమెలా ఉంది? - వైకెయార్**

# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

**బైబిల్ బాగోతం పుస్తకంలో కోనా వీరబ్రహ్మం (కృష్ణాజిల్లా) లేవనెత్తిన ప్రశ్నలు**

1. భార్యను విడనాడితే ఆమె వ్యభిచారిణి అవుతుందట! బైబిలు దృష్టిలో స్త్రీలంటే ఎంత చిన్నచూపో గమనించండి. (మత్తయి 5:32)

2. విడువబడిన దానిని చేసికొనువాడు కూడా వ్యభిచారి క్రిందే లెక్క, విడువబడిన దానిని చేసికొనువాడు వ్యభిచరించుచున్నాడు (మత్తయి 5:32, 19:9)

3. భర్త మరణిస్తే భార్య విధవరాలుగా ఉంటేనే ధన్యురాలు - పౌలు (1కొరింథీ 7 : 39,40)

'క్రైస్తవంలో స్త్రీల స్థితి' అంటూ ఆయన లేవనెత్తిన ప్రశ్నల్లో కొన్ని పైన మీరు చదివారు. మీరు జవాబివ్వదలిస్తే వెంటనే క్రైస్తవనాడు కార్యాలయానికి ఏప్రిల్ 10 లోపు పంపండి. దేవుని వాక్య యధార్థత ఎంతో చూపుటలో భాగస్థులవాలని ఆహ్వానిస్తున్నాం... బ్రదర్. వైకెయార్

**యేసుని గూర్చి లేవనెత్తిన ప్రశ్నల్లో కొన్ని:**

1. **యేసు పాపులను రక్షించడు, శిక్షించును** (మత్తయి 1 : 21 మరియు 3 : 12)

(మత్తయి 1 : 21 లో రక్షించువాడని, 3 : 12 లో శిక్షిస్తాడని వ్రాయబడింది)

2. **యేసు పిరికిపంద** ( మత్తయి 4 : 12-16)

(బాప్తిస్మమిచ్చు యోహానుని చెరలోవేశారని తెలిసికొని వేరేదారి గుండా పారిపోయాడు)

3. **యేసుకు భూతదయ లేదు. ఆయనకు ప్రాణులన్నింటి యెడ సమదృష్టి లేదు.**

(మత్తయి 8 : 28 - 32) (పందుల మంద నీళ్లలో పడి చచ్చెను).

4. **యేసు పచ్చి స్వార్థపరుడు** (మత్తయి 10 : 39)

(మత్తయి 4 : 6 లో సాతాను దూకమంటే తన ప్రాణాన్ని రక్షించుకొనేందుకు దూకక తప్పించుకున్నాడు. 10 : 39 లో తనకోసం మాత్రం పిచ్చిభక్తుల్ని చావమంటున్నాడు.)


MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)
(A Theological Institute of Vision Natives)
*Affiliated to Senate of Serampore College (SSC)*





Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives*. MCT trains nationals as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.

COURSES OFFERED

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | Serampore Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | Serampore Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | College Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | College Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of:

Master's College of Theology
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; E-mail : mctvizag@sify.com


లోకజ్ఞాన హోరులోదైవ జ్ఞాన స్వర మాధుర్యం కంఠ శోషగానే మిగిలి పోతుంది. కేవలం రొట్టె వలన మాత్రమే బ్రతకాలనుకునే మానవులకు జీవాహారమైన దేవుని మాటలు కిట్టడం లేదు. కూటికోసం కోటి విద్యలను నేర్చిన మానవుడు, ఆత్మకు ఆహారమయిన వాక్యమును మాత్రం పట్టించుకొనుట లేదు..... నా అంధకార జీవితాన్ని వెలిగించిన ఆ దివ్య వాక్కుతో మరికొందరిని వెలిగించాలనే ప్రయత్నమే ఈ చిన్న పుస్తకమైన 'జ్ఞానఘోష'.

ఈ పుస్తకంలో కొన్ని అంశాలు క్రైస్తవనాడు పాఠకులు వచ్చే సంచిక నుంచి చదవగలరు. -ఎడిటర్


**Rakshana Tours & Travel Agency**
Regd. by the Govt. of A.P., Regd. No. 1196/2010

"Pray for the peace of JERUSALEM : May they prosper who love you" Psalm 122 : 6

**BIBLICAL STUDY TOUR & PILGRIMAGE**








**ISRAEL I EGYPT I PALSES INE I JORDAN**
**1 2, 10, 9 days - 7 Times in a Year**

Visiting more than 165 Major Historical, Archaeological and Biblical Holy Places from Genesis to Revelation following the route of Exodus and the foot steps of our Lord JESUS CHRIST

Inclusive of Air Tickets, VISA, Border Taxes, Transfers, 5*, 4* & 3* Hotel Accommodation, AC Coaches, Buffet Breakfast, Lunch, Dinner, Entry Fee t all the paid sites, Boat Ride in Sea of Galilee, Peter's Fish Lunch, Nile Cruise Dinner, Tips to Driv rs and Guides, Porterages (No Hidden Cost)

**FOOT STEPS OF ST. PAUL**
**SYRIA | TURKEY | GREECE | PATHOS | RHODES GRETE | SATORINI | ROME | VATICAN**

**Once in Year // 17 Days**
Visiting all the important Places of 4 Missionary Journeys of St. Paul mentioned in the Acts of the Apostles & The Seven Churches of Book of Revelation








All tours organized by
**INTERNATIONAL INSTITUTE OF BIBLICAL THEOLOGY, Chennai**
With The World Renowned Evangelist and the Bible Scholar **REV. DR. SHOWRY BABU KONA**
(Israell Govt. Ministry of Tourism's Goodwill Ambassador)


* Baptisms will be given at River Jordan
* Certificate will be issued by the Ministry of Tourism, Israel
* No Arab Muslim Tour Guides with us
* No Duplicate Places will be shown
* For Church Groups special packages are available

**రక్షణ టూర్స్ & ట్రావెల్ ఏజెన్సీ**
48-8-20/7, మొదటి అంతస్తు, శ్రీ శాంతా కాంప్లెక్స్,
8వ లైను, ద్వారకానగర్, విశాఖపట్నం - 530016

**Rakshana Tours & Travel Agency**
# 48-8-20/7, 1st Floor, Sri Santa Complex,
8th Lane, Dwarakanagar, Visakhapatnam-530016

Cell : 9949284604, Land No : 0891-3058055,3058033 E-mail : rakshnagroup2011@gmail.com


**మోసగాడైన యాకోబు ఇశ్రాయేలుగా మార్చబడ్డాడు. దేవునితో ఉన్నాడు. మన నాయకుల పేరట ఊళ్ళు, వీధులు, జిల్లాలు ఉండొచ్చు గాని ఇశ్రాయేలు అను దేశమే ఆయన పేరిట ఉంది. దేవునితో ఉంటే కలిగే ఆశీర్వాదాలు అంత గొప్పగా ఉంటాయి -బ్రదర్.రత్నకుమార్ (గుంటూరు)**



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# మందిరం ①

*ప్రియులారా!*

బైబిలు నందు దేవుడు మనకై ప్రేమతో వ్రాయించిన వచనాలు చూస్తే తండ్రియైన దేవుడు తనకై తాను మందిరం కట్టమని ఎక్కడా ఎవరికి చెప్పినట్టు ఎటువంటి ఆధారము కానరాదు.

ఆలాగైతే అప్పటినుండి ఇప్పటి వరకు నిర్మించబడుతూ దేవాలయాలుగా పిలవబడుతున్న మందిరాలు ఎందుకు నిర్మించ బడుతున్నాయి? ఆలోచించాలి. వాటిని గూర్చి ప్రభువు మాటలు చూద్దాం.

★ **నా మందిరము ప్రార్థనా మందిర మనబడును**

పై వాక్యంలో ఆయన మందిరము ప్రార్థన మందిరము అనబడును.... అని చెప్పిన దేవుడు.

★ **నా మందిరం సమస్తమైన అవ్యజనులకు ప్రార్థన మందిరమనబడును.**

పై మాటను బట్టి చూస్తే ఆయన మందిరము ''సమస్త అన్యజనులకు'' ప్రార్థనామందిరమని గ్రహించాలి.

ప్రియులారా! దేవుడు బైబిలు చదువుటకు, గ్రహించుటకు మనకు సులువైన మార్గం బైబిలు నందే తెలియజేసాడు. అదెలాగో చూద్దాం....

★ **కొంత ఇచ్చట, కొంత అచ్చట యెహోవా వాక్యము 'మీకు' వచ్చును**

బైబిలు నందు దేవుడు 'మనకు' చెప్పాలనుకున్న మాట కొంత ఇచ్చట, కొంత అచ్చట వ్రాయించారు. పై వాక్యాన్ని మనం ''పరిశీలిస్తే'' యెహోవా ''వాక్యం'' అని ఉంది ''వాక్యములు'' అని లేదు. కాబట్టి దేవుడు చెప్పాలనుకునేది ఏదైనా దాని పూర్తి వివరణ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట బైబిలు నందు ఉంటుంది. అవి వెదికి, కూర్చి ఒక వరుస క్రమంలో చదివితేనే బైబిల్లో గల దేవుని ఉద్ధేశ్యాలను ఆయా వివరణలపై మనం గ్రహించగలం. ఇది తెలియకే మనలో అనేకులు ఎక్కడో, ఏదో ఒక వచనం చదివి అదేనిజమనుకొని పోరబడుచున్నారు. ఎదుటి వారు వేసిన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక తడబడుచున్నారు.

ఏదైనా ఒక పుస్తకం చదువుతున్నపుడు దానికి రచయిత ''ముందుమాట'' లేక ''రచయిత ఉద్దేశం'' అని ఉంటాయి. వాటిని బట్టి ఆ పుస్తకాలు చదివి గ్రహించుటకు అవకాశం ఎక్కువ. మరి బైబిలుకు అటావంటివేవీ లేవు. బైబిలు పరిశుద్దాత్మ దేవుని నడిపింపుచే అనేకులు వ్రాసారు. ఎవరికైనా బైబిల్లో గల ''దేవుని ఉద్దేశం'' అర్థమవ్వాలంటే అందుకు పరిశుద్ధాత్మ తోడు తప్పనిసరి. ప్రార్థన పరిశుద్ధాత్మ నడిపింపు లేనిదే బైబిల్లో గల దేవుని ఉద్ధేశ్యాలు లేఖనాల్లో గల మర్మాలు అర్థంకావన్నవి నిర్వివాదాంశం.

బైబిల్లో గల వాక్యాలను ఆలోచించి చదివిన వారికి సులువుగా అర్ధమవుతుంది. అటువంటి వారే బాగుగా గ్రహించగలరు, బోధించగలరు.

★ **యెహోవా ధర్మశాస్త్రమునందు అనందించుచు దివారాత్రము దానిని ద్యానించువాడు ధన్యుడు**

పైవాక్యం ఎంతనిజమో మనకు తెలుసు. ఈ వివరణ అంతా మీకు దేవుని మాటలు సుళువుగా అర్ధం అగుటకు వ్రాసాను. ఇక మందిరం గురించి అలోచిద్దాం.

మత్తయి సువార్తలో 'ప్రార్థన మందిరమన బడును' అని వ్రాయించిన దేవుడు లూకా సువార్తలో ఇలాగే వ్రాయించారు. గాని అందుకు భిన్నంగా మార్కు సువార్తలో 'సమస్త అన్యజనులకు' అని వ్రాయించారు, ఇదేమాటను ముందుగా ప్రవక్తయైన యెషియా ద్వారా దేవుడు పలికి నట్లు చూడగలం. అక్కడ 'సమస్త జనులకు' అని ఉంటుంది.

పైన గల దేవుని మాటల ప్రకారము మనము అన్యులను ప్రభువు లోకి నడిపించుటకు, వారు వచ్చి ప్రార్ధించుటకు అనుకూలముగా ఉండే కట్టడము అని అర్ధమవుతుంది. దీనికి మరింత వివరణ.

★ **కొందరు మానుకొనుచున్నట్టుగా 'సమాజముగా' కూడుట మానక ......**

★ **'ప్రార్థనా స్థలమునకు' వెళ్ళుచుండగా....**

ప్రార్థనామందిరమంటే అనేక స్థలాల్లో మనుష్యులచే కట్టబడుచున్న కట్టడాలని గ్రహించుట అవశ్యం. ప్రార్థనా స్థలాల అవుసరం ఎంతైనా ఉంది. వాటిని గురించి కొంత తెలుసు కున్నారని నమ్ముతున్నాను.

<u>దేవుడు తనకు మందిరం కట్టమని చెప్పలేదు.</u> తన పిల్లలమైన మనకు ఇల్లు ఉన్నట్లే దేవునికి కూడా ఉండాలనే మనుష్యుల ఆలోచనకు దృశ్యరూప తార్కాణమే దేవునికి మందిర నిర్మాణం. దేవునికే మందిరం కట్టించుకోవాలనే ఆశ ఉంటే పరిశుద్ధ బైబిలు గ్రంథంలో ఈ మాట ఉండకపోవును.

★ **ఇశ్రాయేలీయులతో కూడా నేను సంచరించిన కాలమంతయు నా జనులను పోషించుడని నేను ఆజ్ఞాపించిన ఇశ్రాయేలీయుల గోత్రములలో ఎవరితోనైనను దేవదారుమయమైన 'మందిరమొకటి' మీరు నాకు కట్టింపకపోతిరే అని నేనెన్నడైనను అనియుంటినా ?**

దేవుడే నాతాను అనే ప్రవక్తద్వారా దావీదును ప్రశ్నిస్తున్నారు. గమనించి దేవుని చిత్తమెంటో గ్రహించండి. దేవుడు కరుణామయుడు, తనపిల్లలను (మనలను) ప్రేమించువాడు.

★ **నా నామమును అక్కడ సదాకాలము ఉంచుటకు నీవు కట్టించిన యీ మందిరమును పరిశుద్ధపరిచియున్నాను. నా దృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును.**

దేవుడలా వాగ్దానం చేసినను, నెరవేర్చినను తరువాత దినాల్లో దేవుని ఉద్దేశం ఏలాగున ఉందో చదవండి.

★ **అయితే మీరే గాని మీ కుమారులే గాని యేమాత్రమైనను నన్ను వెంబడించుట మాని నేనిచ్చిన ఆజ్ఞలను కట్టడలను అనుసరింపక యితరమైన దేవతలను కొలిచి పూజించిన యెడల నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చిన ఈ దేశములో వారిని ఉండ నీయక వారిని నిర్మూలము చేసి, నా నామమునకు నేను పరిశుద్ధపరచిన యీ మందిరమును నా సముఖములో నుండి కొట్టివేసెదను.**

అందువల్ల దేవునికిష్టం లేకపోయినను దావీదు ఆయనకిష్టానుసారుడు గనుక దావీదు కోర్కెను మన్నించాడు కానీ దావీదుకు మందిరము కట్టుటకు అవకాశం ఇవ్వలేదు. సొలోమోనుకు ఆ అవకాశం దేవుడిచ్చినట్లు పరిశుద్ధ గ్రంథంలో చూస్తాం. నిజానికి దేవునికి మందిరం ఎవరు కట్టగలరు? ఎవరూ కట్టలేరు. దావీదు కోరిక ప్రకారం మందిరం కట్టిన తరువాత సొలోమోనుకు జ్ఞానోదయం కలిగింది. దేవుని యొక్క ఉన్నతత్వం అర్థం అయింది. తాను కట్టిన మందిరం దేవునికి నివాసస్థలం కాదని తెలుసుకున్నాడు. అందుకు నిదర్శనంగా అప్పుడు పలికిన సొలోమోను మాటలే మనకు కూడా జ్ఞానం తేవాలి.

★ **నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు. ఆకాశమహాకాశములు సహితము నన్ను పట్టజాలవు. నేను కట్టించిన యీ మందిరము ఏలాగు పట్టును?**

ఈ రోజులలో కూడా అనేకులు దేవుని జ్ఞానం ఎరిగియున్నామని చెప్పుకుంటూ వారు కట్టిన కట్టడాలకు దేవాలయమని పేరు పెట్టుదురు.

అలాచెప్పిన వారికి దేవుని శక్తి అర్థం అవలేదని దేవుని జ్ఞానమైన బైబిలు చదివి గ్రహించిన వారు సుళువుగా గ్రహిస్తారు.

★ **ఆయనకు మందిరము కట్టించుటకు చాలినవాడెవడు? ఆయన సన్నిధిని ఆయనకు మందిరమును కట్టించుటకైనను నేనేమాత్రపువాడను? 'ధూపము వేయుటకే' నేను ఆయనకు మందిరమును కట్టదలచియున్నాను.**

దేవునికి మందిరం కట్టించిన సోలోమోనే పై విధంగా ధూపం వేయుటకు మాత్రమే మందిరం అని ఒప్పుకొన్నాడు. ఆ సంగతిని దేవుడు తన గ్రంథమందు వ్రాయించి మనకు సాక్ష్యంగా ఉంచారు. ఇంతకు దేవుడు ఎక్కడుంటారు?

★ **సర్వోన్నతుడు హస్తకృతాలయములలో నివసించడు.**

అంటే చేతితో కట్టిన వాటిలో ఆయన నివాసము చేయరు. దాని భావం మనం చేతితో కట్టిన వాటిలో ఆయన నివాసముచేయరని గ్రహించాలి. మనం చేతితో కట్టుకున్న వాటిలో మనముంటాము. ఆయన కట్టుకున్న మందిరంలో ఆయన ఉంటారన్నది ఎరుగుటయే విజ్ఞుల లక్షణం. ఈ విధంగా మనమాలోచిస్తే ఆయన కట్టిన మందిరం ఎక్కడుందో తెల్సుకొనుటకు లేఖనాలు ధ్యానిద్దాం.

★ **మీరు దేవుని వ్యవసాయమును దేవుడు కట్టు గృహమునైయున్నారు.**

పై వాక్యాన్ని బట్టి మనమే దేవుని ఇల్లని గ్రమించాలి. మరియు దేవుని కోసం ఫలించే పంటగా మనముండాలి.మనమే ఆయనకు అట్టి ఇల్లయితే మనపై నమ్మకంగా మన ప్రభువైన యేసుక్రీస్తు ఉంటారు. ఇది మనకు ఆశీర్వాదం.

★ **క్రీస్తు కుమారుడైయుండి, ఆయన యింటి మీద నమ్మకముగా ఉన్నాడు; దైర్యమును నిరీక్షణ వలని ఉత్సహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల మనమే ఆయన యిల్లు.**

కాబట్టి ప్రియురాలా! మానవ దేహామే 'ఆయనమందిరం' 'ఈ దేహమే దేవాలయం' మనందరం భూమిపై దేవున్ని ఎరుగని అనేకులకు దేవున్ని మనలో కన్పరిచి నడిచే దేవాలయాలమని గుర్తుంచుకోవాలి. తండ్రియైన దేవుడు ప్రభువైన యేసుక్రీస్తు మన నుండి కోరేది అదే.

(వచ్చే సంచికలో)

# తెలుసుకుందాం!


**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**

❖ విద్యార్థుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల లక్నోలోని సిటీ మాంటిస్సోరీ స్కూల్. అందులో విద్యార్థుల సంఖ్య 25 వేలకు పైమాటే.

❖ మామూలు సినిమాలు చూసేటప్పుటికన్నా హారర్ సినిమాలు చూసేటప్పుడు ఎక్కువ మంది పాప్‌కార్న్ తింటారని ఒక అధ్యయనం.

❖ *ప్రపంచంలోని టెలిఫోన్లలో మూడో వంతు ఒక్క అమెరికాలోనే ఉన్నాయి.*

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతాల్లో దాదాపు 50 వరకూ ఒక్క ఆసియా ఖండంలోనే ఉన్నాయి.



నంగీత వరికరాల్లో ఎక్కువగా అముడవుతున్నది హార్మోనికా.

గోళ్ళు, జుట్టు ఈ రెండింటి మూలపదార్థం ఒక్కటే... కెరటిన్!




❖ *రికార్డ్ అయిన సిడిలు, ఖాళీ సిడిల అమ్మకం రెండింటి సంఖ్యా సమానంగానే ఉంది. కాని రికార్డు చేసిన వాటిలో మూడొంతుల సిడిలు పైరసీ చేసినవే అవుతున్నాయని ఒక సర్వేలో వెల్లడయింది.*

❖ *ఇప్పుడు గంటకు 60 కిలోమీటర్లు దూసుకెళ్లే రైళ్లు చాలా ఉన్నాయి. కాని మొట్టమొదట పట్టాలెక్కిన రైలు వేగం ఎంతనుకుంటున్నారు? గంటకు కేవలం ఎనిమిది కిలోమీటర్లే ప్రయాణించేదట!*



❖ సంగీత పరిశ్రమ ఆన్‌లైన్ ద్వారా నాలుగు బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించుకోగలుగుతోంది. కాని చట్ట వ్యతిరేకమైన డౌన్‌లోడ్‌ల వల్ల నలభై బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోతుందట.

❖ మానవ ప్రత్యుత్పత్తి అవయవాలను పోలిన వస్తువులను అమ్మడం, కొనడం, కలిగి ఉండటం అలబామా(అమెరికా)లో నిషిద్ధం.

❖ *నరకం అంటే భయపడటాన్ని స్టిగియోఫోబియా అంటారు.*

RNI APTEL /2006/ 17980

★ ప్రభువు తాను ప్రేమించు వానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును.




HEART FOR NATION MINISTRIES PRESENTS

ప్రభువు కొరకు ఆయుత్త పడియున్న ప్రజలను సిద్దపరచుటకు... లూక 1:17

# అద్భుత స్వస్థత మహాసభలు

## 7, 8, 9 ఏప్రియల్ 2011

ప్రతి సాయంత్రం 6.30 ని॥లకు

హృదయాలను సంధించే సందేశాలు
శక్తివంతమైన స్తుతి ఆరాధన

గురజాడ కళాక్షేత్రం, సిరిపురం, వైజాగ్


Apostle & Prophet
PER EINAR JENSEN


Prophetess
AINA KARIN JENSEN


Evengalist
ROALD JENSEN


Revivalist
MADHU MANOHAR

మరిన్ని వివరాలకు : HEART FOR NATION MINISTRIES

9966579155, 9949790516, 9963778564, 9032223940



# ఈస్టర్ స్పెషల్

## క్రీస్తు దీవెన పండుగ

DON'T MISS IT!

గురజాడ కళాక్షేత్రం,
సిరిపురం జం॥
విశాఖపట్నం -03

అందరూ.. ఆహ్వానితులే



ఏప్రిల్ 24th 2011

సా॥ 5 గం॥లకు

Dr. P.J. Stephen Paul

వివరములకు:
9393117979


<u>లోకోక్తులు :</u> ❖ సామ్యవాదాన్ని అంగీకరించిన వ్యక్తి లక్ష్యసాధనలో మరణాన్ని కూడా సంతోషంగా స్వీకరిస్తాడు - సి.ఎల్. వేపర్.

❖ ఆకలితో ఉన్న వ్యక్తిని ఏ చట్టాలు నిరోధించలేవు - జె.బి.కృపలాని.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | కళ్ళు, చెవులు, హృదయం

మానవుడిని దేవుడు తన ప్రతిరూపంలో సృష్టించాడు, ఊపిరి పోసాడు. దైవాజ్ఞకు లోబడి ప్రపంచాన్ని ఏలుకోమని స్వతంత్రం ఇచ్చాడు. కాని, జరిగిందేమిటి? మానవుడు ఆ స్వతంత్రాన్ని దుర్వినియోగం చేసుకున్నాడు.

తన సృష్టిని గురించి విలపిస్తూ ఆయన ఆవేదనతో అన్న మాటలు:

'వారు కళ్ళతో చూసి, చెవులతో విని, హృదయాలతో అర్థం చేసుకొని నావైపు మళ్ళితే, నేను వాళ్ళను రక్షిస్తాను. కానీవాళ్ళ హృదయాలు మొద్దుబారిపోయాయి. వాళ్ళకు మంచి వినిపించదు. కళ్ళు కనిపించవు' ఇవి యేసుప్రభువు పాపుల గురించి అన్నమాటలు. బైబిలు రెండు భాగాలు. పాత నిభంధనలో యెషయా అనే ప్రవక్త చెప్పిన మాటలను క్రొత్తనిబంధన అనే రెండవభాగంలో యేసుప్రభువు ఉటంకించాడు. ఈ రెండవ భాగం యేసుక్రీస్తు పుట్టకతో ప్రారంభమవుతుంది ఆయన జీవితచరిత్ర, ఆయనపై వచ్చిన విమర్శలు, ఆయన మరణం, పునరుత్థానం, ఆరోహణం వరకూ వుంటాయి. ఆ తరువాత ఆయన శిష్యులు, ఆయనను నమ్మి వెంబడించినవారు, సత్యాసత్యాలను వివరించిన తీరు ఇందులో పొందుపరచబడ్డాయి. మరణం తరువాత మానవుడి స్వర్గ, నరకాల ప్రసక్తి వుంది. చివరిగా ఈ భూగోళం ఏమవుతుందో, ఇందులో తెలియజేయబడింది. 564 పేజీలు, చదివి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

—— ఇదీ అడ్రసు ——
నిరీక్షణ
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

★ శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను.

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*